# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 30-03-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రితో సహా పలువురు ప్రముఖులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.**
2. **వైబ్రంట్ విలేజ్ ప్రచారంలో భాగంగా సాంస్కృతిక, క్రీడా కార్యకలాపాలలో విద్యార్థులు పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్"లో పిలుపునిచ్చారు.**
3. **వేసవి కాలం దృష్ట్యా ప్రతి నగరం, గ్రామంలో నీటి సంరక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్"లో కోరారు.**
4. **ఆంధ్రప్రదేశ్ ప్రజలే ముందు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.**
5. **పర్యాటక కేంద్రాలకు మరింతగా ప్రాచుర్యం కల్పించేందుకు ఎన్టీఆర్ జిల్లాలో 28 పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయనున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.**

==========================

దేశవ్యాప్తంగా.. వేర్వేరు ప్రాంతాల్లో జరుపుకునే చైత్ర శుక్లాది, ఉగాది, గుడి పడవ, చేతి చంద్, నవ్రేహ్, సాజిబు చెయిరోబా సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వసంతకాలం ప్రారంభంలో జరుపుకునే ఈ పండుగలు భారతీయ నూతన సంవత్సర ప్రారంభానికి ప్రతీక అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పండుగలు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శిస్తాయని.. సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆశ, ఉత్సాహాలతో ముడిపడి ఉన్న ప్రత్యేక పండుగ ఉగాది అని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని, శ్రేయస్సును, విజయాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

--------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలుగులో అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యే మన్ కీ బాత్.. మనసులోని మాట కార్యక్రమం 120వ సంచికలో పలు అంశాలపై ఈరోజు ప్రధానమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పండుగను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చాలా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 13- 15 తేదీల మధ్య దేశంలోని వివిధ ప్రాంతాలలో పండుగల వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ సమయంలో దేశమంతటా ఉత్సాహభరిత వాతావరణం ఉందని ప్రధానమంత్రి పేర్కొంటూ..

..వాయిస్ 30 సెకన్లు

-----------------------------

వైబ్రంట్ విలేజ్ ప్రచారంలో భాగంగా సాంస్కృతిక, క్రీడా కార్యకలాపాలలో విద్యార్థులు పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు ఆయన ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా సరిహద్దు గ్రామాల్లో అందరూ.. ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. హాలి డే మెమోరీస్ పేరుతో వారి సెలవు అనుభవాలను పంచుకోవాలని ప్రధాని తెలియజేస్తూ....

...వాయిస్ 25 సెకన్లు

-----------------------------

వేసవి కాలం దృష్ట్యా ప్రతి నగరం, గ్రామంలో నీటి సంరక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. నీటి సంరక్షణపై మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లానే ఈసారి కూడా "క్యాచ్ ద రెయిన్" ప్రచారానికి సన్నాహాలు జరిగుతున్నాయని తెలిపారు. ఈ ప్రచారం ప్రభుత్వానికి సంబంధించింది మాత్రమే కాదని– సమాజానికి, సామాన్య ప్రజలకు సంబంధించిందన్నారు. జల సంరక్షణపై ప్రజా భాగస్వామ్య ప్రచారాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. భూమిపై ఉన్న సహజ వనరులను తర్వాతి తరానికి సురక్షితంగా అందించే ప్రయత్నం చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

-----------------------------

ఆంధ్రప్రదేశ్ ప్రజలే ముందు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఉగాది పురస్కారాలు" ప్రదానం వేడుకలో ఆయన పాల్గొన్నారు. పలు విభాగాలలో విశిష్ఠ ప్రతభను కనపరచిన వారికి పురస్కారాలను అందించారు. ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగంలో న్యూస్ రీడర్ గా పనిచేస్తున్న కనపర్తి రాణి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాది పురస్కారాల ప్రదానం అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేస్తున్నామన్నారు. పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలని పేర్కొంటూ....

..వాయిస్: 30 సెకన్లు....

-----------------------------

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి దస్త్రంపై ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేశారు. దీనిద్వారా 38 కోట్ల రూపాయలు విడుదలకు ఆమోదం తెలిపారు. దీంతో 3 వేల 456 మంది పేదలకు లబ్ధి కలుగుతుందని అధికారులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 23 వేల 418 మంది పేదలకు 281.38 కోట్ల రూపాయలను విడుదల చేశారు.

-----------------------------

పర్యాటక కేంద్రాలకు మరింతగా ప్రాచుర్యం కల్పించేందుకు ఎన్టీఆర్ జిల్లాలో 28 పర్యాటక కేంద్రాలను సర్క్యూట్‌గా మార్చి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.

కొండపల్లి కోటలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సత్యకుమార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ సమస్యలపై గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలపై ఈ సమీక్ష నిర్వహించారు.

---------------------------

మానవాళికి యోగ భారత్ ఇచ్చిన ఒక గొప్ప బహుమతి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన్ కి బాత్ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పై ఆయన ప్రసంగిస్తూ, జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని కోరారు. మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 10 సంవత్సరాల క్రితం 2015 జూన్ 21వ తేదీన జరుపుకున్నామని గుర్తుచేశారు. 2025 యోగా దినోత్సవ ఇతివృత్తంగా 'యోగా ఫర్ వన్ ఎర్త్–వన్ హెల్త్ ' అనే అంశాన్ని నిర్ణయించారని నరేంద్రమోదీ తెలుపుతూ...

..వాయిస్ 30 సెకన్లు....

---------------------------

ఖేలో ఇండియా కార్యక్రమం దేశంలో క్రీడల పట్ల ప్రజల ఆసక్తిని పెంచుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో ఆటగాళ్లు తమ అంకితభావం, ప్రతిభతో మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచారని తెలిపారు. ఈసారి ఈ ఆటలలో గతంలో కంటే ఎక్కువ మంది ఆటగాళ్ళు పాల్గొన్నారని... పారా క్రీడలు ఎంత ప్రజాదరణ పొందుతున్నాయో దీన్ని బట్టి తెలుస్తుందన్నారు. ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో పాల్గొన్న అందరు ఆటగాళ్లను.. వారి కృషిని ప్రధాని అభినందించారు. ఈ ఆటలలో దివ్యాంగ క్రీడాకారులు 18 జాతీయ రికార్డులను కూడా సృష్టించారని... అందులో 12 మహిళా క్రీడాకారుల రికార్డులను ప్రధాని గుర్తుచేశారు..

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి జి. లక్ష్మి కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్...35 సెకన్లు....

=====================